జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం 24, మార్చి, 2026 | 11 పేజీలు


## మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా బాలోజీ



**మంథని, మార్చి 23 (ప్రజాజ్యోతి):** మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాలోజీ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. నల్గొండ ప్రభుత్వ బాలుర కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్న బాలోజీ పదోన్నతి పై మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వచ్చి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు మంథని బాలుర కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉషా కొనసాగారు. ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలిపారు.

## పెట్రేగిన ఇసుక మాఫియా..

- సెలవు దినాల్లో జోరుగా అక్రమ రవాణా
- ఉదయం ట్రాక్టర్ల మోత....రాత్రుల్లో టిప్పర్ల రోత..
- పుట్టగొడుగుల్లా వెలుతున్న ఇసుక డంపులు..
- దర్జాగా డంపులు..రాత్రులు తరలింపులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




వివరాలు 2 లో..

**కథలాపూర్, మార్చి 22:** కథలాపూర్ మండల పరిధిలో పెద్దవాగును అనుకోని ఉన్న గ్రామాల్లో ఇసుక మాఫియా పెట్రేగిపోతోంది. అధికారుల నిఘా సడలడంతో అక్రమ ఇసుక రవాణా రోజురోజుకూ విస్తరిస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాగు తీరాల నుంచి భారీగా ఇసుకను జగిత్యాల, ఆర్మూర్, భీంగల్, నిజామాబాద్, మెట్పల్లి, కోరుట్ల వంటి పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటు ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలిగిస్తున్నారు. అనుమతులు లేకుండానే ట్రాక్టర్లు, టిప్పర్లు ద్వారా ఇసుకను తరలిస్తూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రోడ్లు దెబ్బతినడం, దుమ్ము కాలుష్యం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులతో అధికారులు దాడులు చేసినప్పటికీ దాడులు మామూలే..పట్టుబడితే ఫైన్లకే పరిమితం" కదా అనే చందంగా మారింది అక్రమార్కుల వైనం.



## ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోండి



- జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు



2లో

**రామగిరి, మార్చి 23 (ప్రజాజ్యోతి) :** ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ పదవ తరగతి మరియు అంతకు పైగా విద్యాభ్యాసం పూర్తి చేసిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రభావిత ప్రాంతాలు, పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచితంగా డ్రోన్ టెక్నాలజీ శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా యువత ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకుని భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ పరిధిలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ, ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేదీ లోపు స్థానిక వృత్తి శిక్షణ కేంద్రం (జి.వి.టి.సి.) కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## కటికెనపల్లిలో తీవ్ర విషాదం

### కరెంట్ షాక్‌తో 6 ఏళ్ల బాలుడు మృతి



**ధర్మారం,మార్చి23 (ప్రజా జ్యోతి న్యూస్) :** మండలంలోని కటికెనపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొజ్జ సంపత్ కుమారుడు బొజ్జ అభిరాం (6 సంవత్సరాలు) ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాలుడు అభిరాం పాఠశాలకు వెళ్లి వచ్చినా అనంతరం తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి అన్నం తిన్న తరువాత పక్కనే ఉన్న బల్ల కుమార్ ఇంటి వద్ద ఆడుకుంటూ ఉన్నాడు.ఈ క్రమంలో ఆ ఇంటి బిల్డింగ్ మెట్ల కింద ఉన్న ఎర్త్ వైర్‌కు అతని కుడిచేయి తగలడంతో తీవ్ర కరెంట్ షాక్‌కు గురయ్యాడు.వెంటనే అపస్మారక స్థితికి చేరుకున్న బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై బాలుడి తండ్రి బొజ్జ సంపత్ ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

- 80 లక్షలతో షాదీఖానా నిర్మాణం: పుల్కం రాజు
- వేములవాడలో షాదీఖానా స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..
- సకల వసతులతో నిర్మాణం చేపడతామని వెల్లడి!



2లో

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో

## వేములవాడ అభివృద్ధి..

**వేములవాడ,మార్చ్,23:ప్రజాజ్యోతి :** వేములవాడ పట్టణాభివృద్ధిలో భాగంగా ముస్లిం సోదరుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం షాదీఖానా నిర్మాణానికి 80 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్ మరియు ఇతర మత పెద్దలతో సమావేశమై వారి సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు.




2లో

## అరెస్టులతో ఉద్యమాలు ఆగవు

- మండల బీజేపీ నాయకులు

# పెట్రేగిన ఇసుక మాఫియా...

మొదటి పేజీ తరువాయి

**సెలవు దినాల్లో పందికొక్కుల్లా తోడేస్తూ..**

బొమ్మెన, తకళ్లపెల్లి, తాండ్రియాల, పోసానిపేట,సిరికొండ గ్రామల మధ్య వాగు ప్రాంతంలో వరుసగా శనివారం, ఆదివారం సెలవు దినాలను ఆసరాగా చేసుకుని అక్రమ ఇసుక రవాణా జోరందుకుంది. అధికారులు కార్యాలయాలకు దూరంగా ఉండే వీకెండ్లు, పండుగ రోజులను లక్ష్యంగా చేసుకుని ఇసుక మాఫియా తమ కార్యకలాపాలను విస్తరింపజేస్తోంది. ఓ గ్రామంలోని కుల సంఘం వాగు ప్రక్కన భూమిలో ఇసుక మేటలు వేసిందని ఏకంగా రూ.13 లక్షలకు పలువురికి అమ్మేయగా, మరో గ్రామంలో వాగు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూములను రైతులు తమదే అంటూ అక్రమార్కుల చేతుల్లో పెడుతుండడం అక్రమార్కులు నిరాటంకంగా టిప్పర్ల, ట్రాక్టర్లలో ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. ఇలా తాండ్ర్యాల నుంచి మొదలుకుని పోసానిపేట, బొమ్మెన, గంభీర్పూర్, తక్కళ్ళపల్లి, సిరికొండ గ్రామాల్లో పెద్దవాగు వెంబడి ఉదయం వేళల్లో ట్రాక్టర్లతో కూత కూయిస్తూ...డంపులు చేసి రాత్రి వేళల్లో టిప్పర్ల రోతతో జిల్లాలు దాటిస్తూ ప్రభుత్వానికి భారీగా నష్టం కలిగిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు, కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే ఇసుక లోడ్లు ఎత్తిపోస్తున్నారు. గ్రామ ఉపసర్పంచ్ సైతం అక్రమ రవాణాపై తాండవం చేస్తూ అధికారులకు సమాచారం అందించినా స్పందన లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ రవాణా కారణంగా రోడ్లు దెబ్బతినడం, భూగర్భ జలాలస్థాయి పడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫైన్లు వేసినా అక్రమ రవాణా ఆగడం లేదని, దాంతో ప్రభుత్వానికి నష్టం కలుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫైన్లకు పరిమితం కాకుండా, ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు, మైనింగ్ అధికారులు సమన్వయంతో ప్రత్యేక దాడులు చేపట్టి మాఫియాపై కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కన్నుల పండువగా శోభాయాత్ర



రామనామస్మరణతో మారుమోగిన పురవీధులు



మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు

**కోనరావుపేట,మార్చి.23(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీరామంజనేయ సేవా సమితి అధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి వారి శోభాయాత్రను అత్యంత వైభవంగా శ్రీరామంజనేయ దీక్షాపరులు నిర్వహించారు. ఈసందర్భంగా పచ్చనితోరణాలు, రంగురంగుల పూలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వాహనంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను అశీనులు చేశారు. అనంతరం అర్చకులు రంగనాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించగా శ్రీరామంజనేయ మాల దీక్షపరులు భజన సంకీర్తనలు, డీజే నృత్యాల పురవీధులన్నీ పులకించిపోయినాయి. అనంతరం మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం అందించారు. ఇక్కడ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేటలో జరిగే సీతారాముల కళ్యాణంకు ఆహ్వానం







**రాయికల్, మార్చి 23 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఈనెల 27 రోజున జరగబోయే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం రోజు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ లను ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో జరిగే సీతారాముల కళ్యాణంలో మండల ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ జకిలేటి హరీష్ రావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జుల మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనుపురం సత్యం గౌడ్,బీజేపీ గ్రామ అధ్యక్షులు బోయిని నరేందర్ దుగ్యాల రాంపతి రావు సూర విజయ్ కమిటీ సభ్యులు పాల్గొని ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

మొదటి పేజీ తరువాయి

**డ్రోన్ రంగంలో విస్తరిస్తున్న ఉపాధి అవకాశాలు :**

దేశవ్యాప్తంగా డ్రోన్ టెక్నాలజీ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. వ్యవసాయం, మైనింగ్, నిర్మాణం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సర్వేయింగ్, డిఫెన్స్, మీడియా వంటి విభిన్న రంగాల్లో డ్రోన్ ఆపరేటర్ల అవసరం పెరుగుతోంది. ప్రభుత్వ పథకాలు కూడా డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభించనున్నాయి.

**వ్యవసాయం నుంచి విపత్తు నిర్వహణ వరకు వినియోగం :**

డ్రోన్లు వ్యవసాయ రంగంలో పంటలపై మందుల పిచికారీ, ఎరువుల పంపిణీ, పంటల ఆరోగ్య పరిస్థితి అంచనా వేయడం వంటి పనుల్లో విస్తృతంగా ఉపయోగపడుతున్నాయి. మైనింగ్ రంగంలో భూభాగ సర్వేలు, ప్రమాద ప్రాంతాల గుర్తింపు, భద్రతా పర్యవేక్షణలో కీలకంగా మారాయి. నిర్మాణ రంగంలో ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించడం, మ్యాపింగ్, ప్లానింగ్ వంటి పనుల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. విపత్తు సమయంలో రక్షణ చర్యలు వేగవంతం చేయడం, బాధిత ప్రాంతాలను గుర్తించడం వంటి సేవల్లో కూడా డ్రోన్లు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తున్నాయి.

**సినిమా, భద్రతా రంగాల్లోనూ ప్రాధాన్యం :**

సినిమాటోగ్రఫీ మరియు ఈవెంట్ మేనేజ్మెంట్ రంగాల్లో వైమానిక దృశ్యాల చిత్రీకరణకు డ్రోన్లు విస్తృతంగా వినియోగిస్తున్నారు. భద్రతా విభాగాల్లో సరిహద్దు పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పబ్లిక్ సేఫ్టీ మానిటరింగ్ వంటి కార్యక్రమాల్లో కూడా డ్రోన్ల వినియోగం పెరుగుతోంది. దీంతో డ్రోన్ టెక్నాలజీ ఒక కీలక నైపుణ్యంగా మారుతోంది.

**స్వయం ఉపాధికి మార్గం -- స్టార్టప్ అవకాశాలు :**

డ్రోన్ టెక్నాలజీ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయి. డ్రోన్ సేవలు అందించే స్టార్టప్‌లు ప్రారంభించడం, వ్యవసాయ సేవలు, సర్వే సేవలు, ఈవెంట్ షూటింగ్ వంటి రంగాల్లో స్వంతంగా వ్యాపారం ప్రారంభించి మంచి ఆదాయం పొందవచ్చు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించే వీలుండటంతో ఈ రంగం యువతకు ఆకర్షణీయంగా మారింది.

**అవకాశాన్ని వదులుకోకండి -- జీఎంలు పిలుపు :**

ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువతి, యువకులు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో స్థిరమైన ఉపాధిని పొందాలని జీఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు కోరారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా జీవితంలో ముందంజ వేయాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ అభివృద్ధి..

మొదటి పేజీ తరువాయి

అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ మరియు సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అందులో భాగంగానే మైనార్టీల చిరకాల కోరిక అయిన షాదీఖానాకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో అన్ని హంగులతో, సకల వసతులతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పట్టణ అభివృద్ధిలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐబి) వరుణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, ముస్లిం మైనార్టీ కమిటీ నాయకులు మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలు ఆగవు- మండల బీజేపీ నాయకులు



**బుగ్గారం, మార్చి 23(ప్రజాజ్యోతి ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తే వారిని అక్రమ అరెస్టులతో అణచివేయలేరని బీజేపీ బుగ్గారం మండల అధ్యక్షుడు మెదవేణి శ్రీధర్ తీవ్రంగా మండిపడ్డారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం పోలీసులను వినియోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు. సోమవారం మండల కమిటీ సభ్యులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన సమయంలో పోలీసులు వారిని అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులతో భయపెట్టడం దమనకాండకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, అక్రమాలను బహిర్గతం చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పోలీసు బలగాలతో ఉద్యమాలను అణచివేయవచ్చని భావించడం ప్రభుత్వ అవివేకమని అన్నారు.ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందపల్లి శ్రీనివాస్, కప్పల నరేష్, కప్పల మల్లేష్, విలసాగరం పోచరాజు తదితరులు అరెస్టయ్యారు.

# భగత్ సింగ్ , రాజ్ గురు సుకుదేవ్‌ల ,వర్ధంతి వేడుకలు

**కొనరావుపేట, మార్చి. 23(ప్రజాజ్యోతి)** దేశ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన భరతమాత ముద్దుబిడ్డలు రాజ్ గురు సుకుదేవ్ భగత్ సింగ్ త్యాగాలకు చిహ్నంగా ఘన నివాళులు అర్పించారు. కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ , ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం కోసం భవిష్యత్ కోసం సర్వం త్యాగం చేసిన రోజని మన దేశం కోసం మన భవిష్యత్తు కోసం సర్వం త్యాగం చేసిన రోజు ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ ,రాజ్ గురు సుకుదేవ్ లని కొనియాడారు. ఇందులో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, వెలిశాల రవీందర్ , మర్తనపేట మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు



పురుషోత్తం రావు నాయకులు మోతుకు మోహన్ ,చింతల పరశురాములు, గోపు పరశురాములు, చౌటపల్లి వెంకటేష్ ,శశిధర్ ,ధూర్ల శంకర్, చల్ల జితేందర్ రెడ్డి, లంబ వేణు ,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం..




**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**కరీంనగర్ టౌన్, మార్చి 23 (ప్రజాజ్యోతి )**
దేశ దాస్య విముక్తి కోసం చిరుప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన సాహిబ్ భగత్ సింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు.
సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని గీత భవన్ చౌరస్తాలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఈ దేశం నుండి వెళ్లిపోవాలని ఉద్యమించిన గొప్ప విప్లవ వీర కిశోరమన్నారు.
1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను ఉరి తీసిన రోజు అని గుర్తు చేశారు. వారి ప్రాణ అర్పణతో దేశ ప్రజలు యావత్తు ఉత్తేజితులై స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడారని గుర్తు చేశారు. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ఆనాడే నినదించిన గొప్ప ప్రజ్ఞాశీలి భగత్ సింగ్ అని కొనియాడారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం, దోపిడీ లేని, ఆర్థిక అసమానతలు లేని నవ సమాజం కోసం కృషి చేశారన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ నినాదంతో యువతను పోరాటాల వైపు మళ్ళించారన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గొంతెత్తిన దార్శనికుడు భగత్ సింగ్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోరుకునేవారు దేశవ్యాప్తంగా భగత్ సింగ్, రాజ్గురు, సుఖ దేవుల వర్ధంతి జరుపుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.
వారి వర్ధంతిలు, జయంతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాల న్నారు.
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తుందన్నారు. దేశభక్తి ముసుగులో కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.
నాడు దేశం కోసం అనేకమంది ప్రాణాలర్పిస్తే నేటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను అప్పగిస్తుందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో దోపిడీ లేని, అసమానతలు లేని నవ సమాజం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడి కందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, నాయకులు వడ్ల రాజు, తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, కవంపల్లి అజయ్, గాజుల కనకరాజు, కండె రాజు,అరవింద్, ప్రకాష్, విజయ్, నవీన్, అజయ్, ఆకాష్, రాకేష్ రాకేష్, సందేశ్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో మాదిగల సమగ్రాభివృద్ధికై సదస్సు"

**కొనరావుపేట,మార్చి. 23(ప్రజాజ్యోతి)**
మాదిగలు సాధించిన అలుపెరుగని పోరాటాన్ని గౌరవిస్తూ సామాజిక న్యాయ సాధనలో పోరాటం చేసిన యుద్ధ వీరుల ఆత్మగౌరవాన్ని నిలుపుతూ తెలంగాణ కు జ్ఞాన కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్శిటీ మేధో వర్గం సామజిక ఉద్యమాలను ముందుకు తీసుకపోవడంలో భాగంగా ఆ భాధ్యతను సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ తీసుకుంటూ అన్ని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ,మాదిగ ఉపకులాల పోరాటాన్ని అభినందిస్తూ "మాదిగల -మెగా సన్మానం" ఆలాగే మాదిగల సమగ్రాభివృద్ధికి మాదిగల దశదిశ నిర్ణయించే అంశాలు ఐనా సామాజిక సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధిని కోరుకుంటూ ఈ నెల 31 న ఓయూ లో సెమినార్ సదస్సు నిర్వహించబ డుతుందనీ.జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, నాయకులు అమర్, ఆకాష్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు..



# జభగత్ సింగ్ ఆశయాల సాధనకు విద్యార్థులు,యువత కృషి చేయాలి

**- ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపులి**

**కరీంనగర్ టౌన్ మార్చి 23( ప్రజా జ్యోతి )**



భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహం వద్ద అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ను స్మరించుకుంటూ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ...భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహా విప్లవ వీరులని పేర్కొన్నారు. వారి త్యాగస్ఫూర్తిని, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా, వైద్య, ఉపాధి రంగాలలోని ప్రజావ్యతిరేక విధానాలు సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఏకమై, సమష్టిగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ధరలో అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.అమర వీరుల ఆశయాలను సాధించేందుకు ప్రజలు, ముఖ్యంగా విద్యార్థి-యువజనులు ముందుకు వచ్చి ఉద్యమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ,వంశీ , రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో షహీద్ దివాస్ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులు



**ధర్మారం,మార్చి 23 (ప్రజా జ్యోతి న్యూస్):** మండల కేంద్రంలో షహీద్ దివాస్ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.దేశ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్,శివరాం హరి రాజ్ గురు,సుఖదేవ్ థాపర్ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉద్వేగభరితంగా సాగింది.పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ రావు మాట్లాడుతూ,స్వాతంత్ర్య సమరంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.యువత వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సామాజిక శ్రేయస్సు కోసం యువత ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన ఉపాధ్యక్షుడు తిరుపతి,జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్,సామాజిక కార్యకర్తలు,ప్రతినిధులు,దేశభక్తులు,యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## పదోన్నతి తో బదిలీపై తహసిల్దార్ పుల్లూరు

## జగదీశ్వరరావుకు ఘన సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 23 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దారుగా పనిచేసే ఖమ్మం జిల్లా పాల్వంచ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొంది .బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు ను. తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో. సోమవారం రోజున ఏర్పాటుచేసిన సమావేశంలో. శాలువా పూలమాలలతో. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సిరిమల్ల. సీనియర్ అసిస్టెంట్ అజీమ్ .ఆర్ ఐ లు .హోలి. నిహారిక .జూనియర్ అసిస్టెంట్ సారాయు .వివిధ గ్రామాల సర్పంచ్ .మాజీ ఎంపిటిసిలు.విపిఓలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వాగు స్నానానికి

## వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**కోరుట్ల రూరల్ మార్చి 23 ప్రజా జ్యోతి:**
కోరుట్ల మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామానికి చెందిన చిట్టి కొమురయ్య (55 ) 22వ తారీకు ఉదయాన్నే సుమారు 9 గంటల సమయంలో వాగులోకి స్నానానికి వెళ్లిన చిట్టి కొమురయ్య ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భార్య అయిన చిట్టి వాని తన తల్లి వద్దకు వెళ్లాడేమోనని అనుకొని చూడగా రాత్రి వరకు రాకపోవడంతో ఊరంతా గాలించారు కాగా ఈరోజు ఉదయాన్నే తన తల్లి ఇంటి వెనకాల వాగులో శవమై కనిపించాడు. కాదా తన భార్య అయిన చిట్టి వాని కథనం ప్రకారం తనకు గత 20 సంవత్సరాలుగా మూర్ఛ వ్యాధి ఉందని. తను వాగులో స్నానానికి వెళ్లిన సమయంలో తనకు ఫిట్స్ రావడంతో వాగులో మునిగి చనిపోయాడని తాను వివరించారు. ఈ మేరకు కోరుట్ల ఎస్సై చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## పేకాటరాయుళ్ల పట్టివేత :

## 98,200 నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం

**కోరుట్ల రూరల్ మార్చ్ 23 ప్రజా జ్యోతి:**
కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామ సమీపంలో గల మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో కోరుట్ల పోలీసులు , జగిత్యాల సిసిఎస్ పోలీసులు మూకుమడిగా దాడి చేసిపేకాట రాయాలని పట్టుకున్నారు. కోరుట్ల ఎస్ హెచ్ ఓ చిరంజీవి మాట్లాడుతూ తమకున్న సమాచారం మేరకు మామిడి తోటలో పేకాట ఆడుతున్న పెరల శరత్ బాబు, అబ్దుల్ రెహమాన్ నాంపల్లి శ్రీధర్,గాంధారి శ్రీనివాస్,లు నలుగురు వ్యక్తుల దగ్గర నుండి 98, 200 ల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

# ముస్తాబాద్‌లో సర్పంచ్లతో పోలీస్ సమావేశం

## గ్రామ భద్రతపై కీలక చర్చలు

**ముస్తాబాద్, మార్చ్ 23 ( ప్రజా జ్యోతి )**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని రక్షక భట నిలయంలో ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల గౌరవ సర్పంచ్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే వేసవి కాలంలో గ్రామాలలో దొంగతనాల బెడదలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు.గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల ఏర్పాటు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, రాత్రి పహారా వంటి అంశాలపై సర్పంచ్లకు సూచనలు చేశారు. అలాగే వివిధ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామాలలో చట్టాలను కచ్చితంగా అమలు చేయడంలో, ప్రభుత్వానికి మరియు అధికారులకు పూర్తి సహకారం అందిస్తూ నేరాల నుండి తమ గ్రామాలను కాపాడుకునేందుకు కట్టుబడి



ఉంటామని తెలిపారు.అనంతరం ఎస్సై గణేష్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మరియు మండలంలోని అన్ని గ్రామాల గౌరవ సర్పంచులు పాల్గొన్నారు.

# రామాజీపేటలో జరిగే సీతారాముల కళ్యాణంకు ఆహ్వానం





**రాయికల్, మార్చి 23 (ప్రజా జ్యోతి)**
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఈనెల 27 రోజున జరగబోయే సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం రోజు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్ లను ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో జరిగే సీతారాముల కళ్యాణంలో మండల ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ జకిలేటి హరీష్ రావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జుల మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనుపురం సత్యం గౌడ్,బీజేపీ గ్రామ అధ్యక్షులు బోయిని నరేందర్ దుగ్యాల రాంపతి రావు సూర విజయ్ కమిటీ సభ్యులు పాల్గొని ఆహ్వాన పత్రిక అందజేశారు.

